www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 04 | ఏప్రిల్ | 2026
పేజీలు : 7

## జిల్లాలో జనగణన పనులు సమగ్రంగా చేపట్టాలి




-ఇంటింటికి వెళ్లి ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన డేటా సేకరించాలి
- కలెక్టర్ అంకిత్

# పొరపడ్డారా.. త్వరపడ్డారా..!

-వెలుగుమట్ల లబ్ధిదారుల్లో అనర్హులు

-ఆందోళనకు సిద్ధమవుతున్న విపక్షాలు





**ప్రజాపక్షం/ ఖమ్మం :** వెలుగుమట్ల భూదాన్ భూముల లబ్దిదారుల జాబితాలో అనేక మంది అనర్హులకు చోటు దక్కిందని కనీసం భూదాన్ భూములను చూడని వారిని కూడా లబ్దిదారుల జాబితాలో చేర్చి ఎంచక్కా స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికార యంత్రాంగం వెలుగుమట్ల వినోబానగర్ కాలనీకి సంబంధించి బాధితుల వివరాలను సేకరించి వారి పూర్వాపరాలను పరిశీలించి లబ్దిదారులను ఎంపిక చేసినప్పుడు ఈ అనర్హులకు లబ్దిదారుల జాబితాలో

మిగతా 2లో..

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకుని ఖమ్మం నగరంలో ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా కథోలిక్ చర్చ్ ఆధ్వర్యంలో 40 రోజులు దీక్ష తీసుకున్న వారితో ప్రదర్శన నిర్వహించారు. పాత బస్టాండ్, జెడ్పి సెంటర్, ఎన్‌టిఆర్ సర్కిల్, కొత్త బస్టాండ్, కరుణగిరి వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఏసుప్రభువు సిలువపై ఉన్న వేషధారణతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ నగిలి ప్రకాష్ మాట్లాడుతూ దైవకుమారుడైన ప్పటికీ ఏసుక్రీస్తు మానవుని వల్ల బాధలు పడి రక్షణ కోసం ప్రాణాలు అర్పించారన్నారు. క్షమాపణ పంచి త్యాగం చేసిన వ్యక్తి ఏసుక్రీస్తు అని బడుగు, బలహీన వర్గాల కుటుంబాల్లో వెలుగులు నింపి అందరికీ పరలోక దీవెనలు అందించిన దైవకుమారుడన్నారు. అనంతరం కరుణగిరిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యువకులు ఏసుప్రభు పాత్ర, మేరీమాత వేషధారణలు, భక్తి ఉపన్యాసాలు, గేయాలతో యాత్ర కొనసాగింది. కార్యక్రమంలో పాద ర్లూ ఎస్ ఐజాక్, జ్ఞానేష్, జయరాజు, గోవా శౌరయ్య, టి.అంటోని, సురేష్, ఏసురాజు, రాజు, సంఘస్తులు పాల్గొన్నారు.



## ఖమ్మంలో గుడ్‌ఫ్రైడే వేడుకలు





# ఆదివాసి గూడాల్లో ఇప్పపూల పండుగ

ఇప్ప పూల రాకతో పల్లెల్లో సందడి

**ప్రజాపక్షం/కరకగూడెం :** వసంత ఋతువు రాకతో తిర్యాని అడవులు మళ్లీ జీవకళను సంతరిం చుకున్నాయి. అడవి తల్లే జీవనాధారంగా బతికే గిరిజన పల్లెల్లో ఇప్పపూల పరిమళం కొత్త ఉత్సా హాన్ని నింపుతోంది. తెల్లవారుజామునే గిరిజనులు బుట్టలు చేతబూని అడవుల బాట పడుతున్నారు. ఈ ఇప్పపూల సేకరణ కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదు. మారుమూల గిరి జన కుటుంబాలకు వేసవి కాలంలో ప్రధాన ఆర్థిక వనరుగా నిలుస్తోంది. పూర్వం గిరిజనులు 100 నుంచి 118 ఏళ్ల వరకు

మిగతా 2లో..

# పౌరపడ్డారా.. త్వరపడ్డారా..!

(మొదటిపేజీ తరువాయి)

చోటు ఎట్ల దక్కిందన్న ప్రశ్నకు సమాధానం లేదు. అధికార యంత్రాంగం ఏకపక్షంగా వ్యవహారిస్తుందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అనర్హులకు సంబంధించి ఆరోపణలు వచ్చినప్పుడు విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం మేము ఇచ్చిందే జాబితా మేము చెప్పిన వారే లబ్దిదారులు అన్నట్లుగా వ్యవహరించడం సరికాదన్న వాదనలు వినపడుతున్నాయి. ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని భూదాన్ భూముల్లో గడిచిన పదేళ్లుగా నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తుండగా ఫిబ్రవరి 24న వేలాది మంది పోలీసులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో కూల్చివేశారు. దీనిపై ప్రభుత్వం తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. విమర్శల నుంచి బయటపడడంతో పాటు లబ్దిదారులకు న్యాయం చేయాలన్న ఆలోచనతో మొత్తం 720 మంది వెలుగుమట్ల నిర్వాసితుల్లో 311 మందిని అన్ని విధాలా అర్హులుగా గుర్తించి వెలుగుమట్ల భూదాన్ భూముల్లోనే స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేశారు. దానిని ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మరో 101 మందికి వారి వారి సొంత మండలాల్లో స్థలాలు ఉండడంతో ఆయా మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారు. వెలుగుమట్ల లబ్దిదారుల ఎంపికలో అధికార యంత్రాంగం మంత్రుల ఒత్తిడితో త్వరపడ్డారో లేక విచారణలో క్షేత్ర స్థాయి సిబ్బంది సరైన సమాచారం ఇవ్వక పొరపడ్డారో కానీ అనేక మంది అనర్హులకు వెలుగుమట్ల లబ్దిదారుల జాబితాలో చోటు దక్కింది. కూల్చివేతల ద్వారా జరిగిన నష్టాన్ని పూడ్చుకునే క్రమంలో ప్రభుత్వం సత్వర నిర్ణయం తీసుకోవడం వల్ల పొరపాటు జరిగి ఉంటే బాధితుల ఆందోళన రాజకీయ పక్షాలు వివిధ సంస్థలు, సంఘాల వినతి తర్వాత లబ్దిదారుల్లో అనర్హులు ఉంటే తొలగించాల్సిన అధికార యంత్రాంగం ఆ పని చేయలేదు. వెలుగుమట్ల వినోబానగర్ కాలనీలో ఒక్క రోజు నివసించని వారికి కూడా ఈ జాబితాలో చోటు దక్కిందని వారికి ఖమ్మం నగరంలో విలువైన స్థలాలు, భవనాలు ఉన్నాయని అటువంటి వారిని ఎలా లబ్దిదారులుగా గుర్తించారని బాధితులు ప్రశ్నిస్తున్నారు. కొందరు క్షేత్ర స్థాయి సిబ్బంది రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి రాజకీయ నేతల అనుచరుల పేర్లను చేర్చారన్న విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఒక లబ్దిదారునికి సొంత గ్రామంలో వ్యవసాయ భూమి ఉండి పక్కా ఇల్లు ఉన్నా కూడా లబ్దిదారుల జాబితాలో చేర్చారని మరో మహిళకు సంబంధించి పిల్లలు విదేశాలలో స్థిరపడి ధనిక కుటుంబానికి చెందిన ఆమెకు లబ్దిదారుల జాబితాలో చోటు కల్పించారని బాధితులు ఆరోపిస్తున్నారు. వెలుగుమట్ల మోడల్ కాలనీకి సంబంధించి పట్టాలు అందజేసిన జాబితాను మరో సారి పునః పరిశీలించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే కొన్ని పక్షాలు ప్లాట్ల నెంబర్ల వారీగా అనర్హుల జాబితాను ఇచ్చినా చర్యలు తీసుకోలేదని ఇక ఆందోళనే మార్గమని ఆ పార్టీ హెచ్చరిస్తుంది. అధికార యంత్రాంగం ఇప్పటికైనా పునః పరిశీలన చేయాలని అనర్హులు ఉంటే వెంటనే జాబితా నుంచి తొలగించి అర్హులకు అర్హత కల్పించాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా కూల్చివేతల్లో నష్టపోయిన బాధితుల్లో అనేక మందికి అర్హత ఉందని మరోసారి విచారణ జరిపి అర్హత కలిగిన వారిని లబ్దిదారులుగా ఎంపిక చేయాలని కోరుతున్నారు.



### పోలీస్ తీరు భేష్...

వెలుగుమట్ల విషయంలో అక్రమ వసూళ్లకు పాల్పడిన వారి పట్ల జిల్లా పోలీసులు వ్యవహరిస్తున్న తీరు ప్రశంసలు అందుకుంటుంది. సామాన్యులకు రకరకాల ఆశలు చూపి పెద్ద మొత్తంలో వసూలు చేసి పబ్బం గడుపుకునే వారికి ఇది ఒక హెచ్చరికగా మారింది. నగదు చెల్లించి నష్టపోయిన వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించి అక్రమార్కులను దండించడంతో పాటు వారి స్థిర చరస్తులను జప్తు చేయడం కూడా అభినందనీయమే. అయితే దాదాపు 1500 మంది నుంచి నగదు వసూలు చేశారని బాధితులందరి వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారికి కూడా న్యాయం జరిగేలా చూడాలని పోలీసులను కోరుతున్నారు. స్థిర చరస్తులను జప్తు చేయడంతో పాటు బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆరున ఆదిలాబాద్‌లో బహిరంగ సభ

## -ఖమ్మం జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలిరండి

## -జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర పూర్తయి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలో ఈ నెల ఆరున నిర్వహించే బహిరంగ సభకు ఖమ్మం జిల్లా నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క 2023 మార్చి 16న చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మూడేళ్లు పూర్తయిందన్నారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజక వర్గం పిప్పిరి గ్రామంలో మొదలైన పాదయాత్ర ఖమ్మం నగరంలో ముగిసిందన్నారు. ఈ పాదయాత్ర 108 రోజులు, 17 జిల్లాలు, 36 నియోజక వర్గాలు, 750 గ్రామాల మీదుగా 1350 కిలో మీటర్లు కొనసాగిందన్నారు. భట్టి విక్రమార్క తన ఆరోగ్యం క్షీణించిన పాదయాత్రకు ప్రజల నుంచి వచ్చిన ఆదరణ చూసి నిర్వీరామంగా కొనసాగించారన్నారు. ఈ పాదయాత్రలో భట్టి విక్రమార్క అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యారన్నారు. ఈ పాదయాత్ర విజయం కావడంతో రాష్ట్రంలో పార్టీ బలోపేతం కావడంతో పాటు 2023 ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి ఒక బలమైన పునాది వేసిందన్నారు. పాదయాత్ర చేపట్టి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల ఆరున ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామంలో బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సభకు ఖమ్మం జిల్లా నుంచి కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం పాదయాత్ర చేపట్టి మూడేళ్లయిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నూతి సత్యనారాయణ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మినారాయణ, మాజీ ఎంఎల్‌ఎ కొండబాల కోటేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం నగర మాజీ అధ్యక్షులు మహ్మద్ జావిద్, అనుబంధ సంఘాల అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, వేజండ్ల సాయికుమార్, సయ్యద్ గౌస్, పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, మొక్కా శేఖర్‌గౌడ్, కాపా మురళీకృష్ణ, సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటాబాబా, మూడుముంతల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యకు పరిష్కారం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం లభించిందని కార్పొరేటర్ లకావత్ సైదులు తెలిపారు. శుక్రవారం ఎనిమిదవ డివిజన్ కొత్త డబుల్ బెడ్‌రూం కాలనీలో ఏర్పాటు చేసిన తాగునీటి పంపును కార్పొరేటర్ సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో కాలనీలో తాగునీటి కొరత లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించినట్లు తెలిపారు. బోరును శుభ్రం చేయడంతో పాటు కొత్త మోటార్, పైపులు, వైరింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బోరు నుండి కాలనీకి కొత్త పైపులైన్ వేయించి నీటి సరఫరాకు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కాలనీవాసులకు నీటి సమస్య ఉండదని తెలిపారు. నీటి సరఫరా పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసి కార్పొరేటర్ సైదులుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదివాసి గూడాల్లో ఇప్పపూల పండుగ





(మొదటిపేజీ తరువాయి)

నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించేవారని గిరిజన పెద్దలు గుర్తు చేసుకుంటున్నారు. వారి సుదీర్ఘ ఆయుష్షు వెనుక ఇప్పాపు సారం అనే సంప్రదాయ పా నీయం ప్రధాన పాత్ర పోషించేది. ఇది శరీరానికి శక్తిని ఇవ్వడమే కాకుండా రోగ నిరోధక శక్తిని పెంచుతుందని వారు బలంగా విశ్వసిస్తారు. రసాయనాలు లేని రాగులు, సజ్జలు, జొన్నలు, మక్కలు వంటి చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం, అటవీ ఔషధ మొక్కలతోనే చిన్నపాటి వ్యాధులను నయం చేసుకోవడం వల్ల వారుసంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేవారు. ఇప్ప పూల సేకరణ సమయంలో గిరిజనులు అప్రమ త్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఇప్పపూల వాసనకు ఆకర్షితమై ఎలుగుబంట్లు వచ్చే అవకాశం ఉన్నందున ఒంటరిగా అడవుల్లోకి వెళ్లవద్దని హెచ్చరిస్తున్నారు. గుంపులుగా వెళ్లాలని, వన్యప్రాణుల పట్ల జాగ్ర త్తగా ఉండాలని కోరుతున్నారు.

### రోజులు మారుతున్నా..

### సంప్రదాయాలు మారవని గిరిజనుల నమ్మకం...

మారుతున్న కాలంతో పాటు గిరిజన సంప్రదాయాలు, సహజ జీవన విధానం క్రమంగా కనుమరుగవుతున్నాయి. అడవులు తగ్గిపోవడం, రసాయన ఎరువుల వాడకం పెరగడం వల్ల పాతతరం నాటి ఆరోగ్య రహస్యాలు నేటి తరానికి అందడం లేదు. యువత ఉపాధి కోసం నగరాలకు వలస వెళ్తుండటంతో అటవీ జ్ఞానం వారస త్వంగా అందడం లేదు. మా పూర్వీకులు ప్రకృ తితో జీవించారు. ఇప్పుడు మేము ప్రకృతిని కోల్పోతున్నాం అని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఇప్పపువ్వు సేకరణలో అడవుల్లో చర్యలు చాలా అవసరం :

### వెంకటనారాయణ, ఆదివాసి జెఎసి మండల అధ్యక్షులు



ప్రకృతిపై ఆధారపడి జీవించే గిరిజన సంస్క తిని కాపాడుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం ఉంది. తెలంగాణలో దొరికే దీని జ్యూస్ తాగితే నూరేళ్లు బతుకుడు పక్కా.. అడవి బిడ్డలకు ఆయువు నిచ్చే చెట్టు. కరువు కాటకాల నుండి కాపాడిన చెట్టు. పుట్టుక నుండి చావు వరకు బతుకుతో బంధం అల్లుకున్న చెట్టు. అడవి తల్లినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆదివాసి గిరిజనులకు, అడవి బిడ్డలకు వరప్రదాయినిగా కొనసాగుతున్న చెట్టు. అదే ఇప్ప చెట్టు.. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగుతున్న పేరు. ఆ చెట్టు ప్రసాదించే ఇప్ప పండ్లతో ఇప్ప సారా తయారీ చేస్తే ఆదాయానికి ఆదాయం ఆరోగ్యానికి ఆరోగ్యం అంటూ అసెంబ్లీ సాక్షిగా చర్చ తెర పైకి రావడ తో రాష్ట్రమంతా ఇప్ప పేరు మోరుమోగిపోతోంది. ఇంతకీ ఇప్ప పువ్వు కున్న ప్రత్యేకత ఏంటీ.. ఇప్ప పువ్వు నుండి ఏమేమి తయారు చేస్తారు. ఆదివాసీల కల్పతరువుగా ఇప్ప ఎందుకు కొనసాగుతుందో తెలియాలంటే అడవుల జిల్లా ఆదిలాబాద్, భద్రాదికి కు వెళ్లాల్సిందే. సామాజిక సంస్థలపై ఉంది. ఇప్ప చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడంతో పాటు ఔషధ మొక్కల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని పోలెబోయిన వెంకటనారాయణ అన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన వైరా ఎస్సై



**ప్రజాపక్షం/వైరాః** వైరా మండల కేంద్రంలో కెజి సిరిపురం గ్రామంలో బస్టాండ్ సమీపంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సోషల్ సర్వీ మ్యాన్ లతీఫ్ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధులుగా హాజరైన వైరా ఎస్సై పుప్పాల రామారావు, గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వైరా ఎస్సై పుప్పాల రామారావు మాట్లాడుతూ సోసల్ సర్వీస్ మ్యాన్ లతీఫ్‌ని అభినందిస్తూ గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇలానే సేవా కార్యక్రమాలు చేస్తూ ఉండాలని కోరారు. వేసవి కాలంలో ప్రజల దబూహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రస్తుతం ఎండలు అత్యధికంగా ఉండటంతో ప్రజలకు చల్లని నీటిని అందించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి నిర్ణయమని చెప్పారు. ప్రజలు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ధాతలు కూడా ముందుకు రావాలి. గ్రామంలో యువత కూడా జాగ్రత్తలు తీసుకుంటూ సేవా కార్యక్రమంలో ముందు ఉండాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోప్రత్యేక అతిధులుగా గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, ఐనాల సైదులు, ఉప సర్పంచ్ జంగా పుష్పావతి, వాకదాని శ్రీనివాసరావు, షేక్ సైదా, దుప్పటి కృష్ణారావు, హిమాం సాహెబ్, మౌలాలి, తాటి వెంకటేశ్వర్లు, షేక్ జమీల్, నారపోగు తిరుపతిరావు, బొడ్డు హుస్సేన్, హరీష్, అశోక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పాం సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకం

**-ఆశాజనకంగా పామాయిల్ ధర**
**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతుల కృతజ్ఞతలు**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాష్ట్రంలో ఆయిల్ పాం సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకం అందిస్తుందని మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్ తెలిపారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంభించాలని ఆయన తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని బాలపేటలో గల పామాయిల్ క్షేత్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మానుకొండ రాధాకిషోర్ మాట్లాడుతూ స్వతహాగా రైతు అయినా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు పంటల మార్పిడి విధానాన్ని అవలంభించాలని సూచిస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో మిర్చి, పత్తి, మొక్కజొన్న వంటి పంటలు పండించిన సమయంలో ఉన్న ధర ఇప్పుడు ఉన్న ధరలో ఎటువంటి వ్యత్యాసం లేదని కానీ పెట్టుబడులు మాత్రం గణనీయంగా పెరిగాయన్నారు. పామాయిల్ సాగుపై రైతులు దృష్టిసారించాలని తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం లభిస్తుందని, పామాయిల్ సాగులో మూడేళ్ల పాటు అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చునని తెలిపారు. ప్రభుత్వం కూడా రాయితీలు అందించి ప్రోత్సహిస్తుందన్నారు. పాలేరు భక్తరామదాసు ప్రాజెక్టు ద్వారా తిరుమలాయపాలెం మండలాన్ని సస్యశ్యామలం చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండలంలో సాగునీటిని అందించేందుకు రూ. 70 కోట్లతో మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా అన్ని చెరువులకు కృష్ణా నీటిని తరలించి సాగునీటిని అందిస్తున్నారన్నారు. రఘునాథపాలెం, ఖమ్మం అర్బన్ మండలంలో రైతులు ఆయిల్ పాం సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. గతంలో మార్కెటింగ్ ఉండేది కాదని ఇప్పు డు కొణిజర్ల మండలం అంజనాపురం వద్ద పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేశారని రఘునాథపాలెం ప్రాంతంలో కూడా పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం పామాయిల్ ధర కూడా టన్ను రూ. 23,000 ఉందని ఇది మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. మండలంలో వేబ్రిడ్జి నిర్మాణం, వ్యవసాయ పనిముట్లు, రైతులకు సంబంధించి పలు సమస్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విన్నవించనున్నట్లు ఆయన తెలిపారు. పామాయిల్ ధర పెంచేందుకు కృషి చేయడంతో పాటు రైతులకు తోడ్పాటునందిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఈ సందర్భంగా రైతాంగం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. రైతులు పామాయిల్ సాగు వైపు దృష్టి సారించాలని కోరారు. ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండలాన్ని సస్యశ్యామలం చేసేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసి సాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. బూడిదంపాడు, సూర్యాతండా, పంగిడి గ్రామాల్లోని చెరువులను కూడా మంచుకొండ ఎత్తిపోతల పథకం నుంచి నీటిని అందించాలని కోరారు. రైతులు పామాయిల్ సాగు వైపు దృష్టి సారించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా రైతులకు ప్రోత్సాహకాన్ని అందించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కన్వీనర్ వాంకుడోత్ దీప్లానాయక్, తమ్మిని నాగేశ్వరరావు, కేతినేని సీతారామయ్య, మందడపు భాస్కర్‌రావు, కుర్రా భాస్కర్‌రావు, భూక్యా రామచంద్రు, తావుర్యా నాయక్, కుర్రా మహేష్, వెంకటేశ్వర్లు, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటిలో అట్టహాసంగా అరోహన్

**-ఆటపాటలతో సందడి చేసిన విద్యార్థులు**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎస్‌బిఐటి అటానమస్ కళాశాలలో అరోహన్ 2026 వేడుకలు విద్యార్థుల కేరింతల నడుమ అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం కళాశాలలో అరోహన్ 2026 వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన డిఆర్‌డివో డిజిఎం రామస్వామి సౌందర్యరాజన్, కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్‌డివో డిజిఎం (భారత్ డైనమిక్స్ లిమిటెడ్) రామస్వామి సౌందర్యరాజన్ మాట్లాడుతూ ప్రస్తుతం కృతిమ మేథస్సు యుగంలో ఉద్యోగ భద్రత, ఉద్యోగాలపై ఆందోళన నెలకొందన్నారు. కృత్రిమ మేథస్సుకు సరైన సమాధానం మానవ మేధస్సే అన్నారు. మానవ మేథస్సును ఉపయోగించి నూతన ఆవిష్కరణలు చేస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రస్తుత యుగంలో డ్రోన్ టెక్నాలజీ బహుళ ప్రయోజనాలను సమకూరుస్తుందన్నారు. విద్యార్థులు ఈ అంశంపై దృష్టిసారించి నూతన ఆవిష్కరణలు చేయాలని సూచించారు. ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నూతన ఆవిష్కరణల కోసం ఇన్నోవేషన్ సెల్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించే హ్యాకథాన్, ఐడియాదాన్ వంటి పోటీలలో పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని దీనికి కారణం మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తాము శిక్షణ ఇవ్వడమేనన్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే నూతన ఆలోచనలతో అరోహన్ 2026 సందర్భంగా ప్రాజెక్టు ఎక్స్‌పోలను ప్రదర్శిచండం కళాశాలకు గర్వకారణమని కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. రోబో టెక్నాలజీలో ఈ అరోహన్ ప్రారంభోత్సవాలు నిర్వహించడం కళాశాలకు ఉన్న సాంకేతిక సత్తాను తెలియజేస్తుందని వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ అరోహన్ 2026 టెక్నికల్ ఫెస్ట్ సందర్భంగా ఇతర కళాశాలల నుండి 70 మంది విద్యార్థులు పాల్గొని పోటీతత్వాన్ని చాటారన్నారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టు ఎక్స్‌పోలో విద్యార్థులు ప్రదర్శించిన 40 ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, హెచ్‌వోడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వేతనాలు అందక నగర దీపికల ఇబ్బందులు

**-స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు నిలిపివేత**
**-ఇబ్బందులు పడుతున్న మహిళా సంఘ సభ్యులు**



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని నగర దీపికలకు గత ఏడు నెలలుగా వేతనాలు అందక జీవనభారం తో ఇబ్బందులు పడుతున్నారు. దీంతోపాటు గత ఏడు నెలలుగా బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీ నిధి, చిరు వ్యాపారులకు రుణాలు, పలు రకాల జీవనోపాదుల కోసం అందిస్తున్న రుణాలు, అందే రుణాలు పూర్తిగా నిలిచిపోవడంతో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో ఉన్న మహిళలు, నగర దీపికలకు వేతనాలు అందక వారికి రుణాలు వీరికి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో ఉన్న 600 స్వయం సహాయక సంఘాలు 17 సమైక్యలు, 6000 మంది సభ్యులు సమాచార డేటా పట్టణ పేదరిక నిర్మూల సంస్థకు బదిలీ అయినా కూడా అనుసంధానం కాకపోవటంతో గత ఏడు నెలలుగా గౌరవ వేతనాలు నగర దీప దీపిక లకు అందక జీవన జీవనం భారంగా మారింది. దీంతో పాటు పట్టణ పరిధి లోని ఉన్న 6000 మందికి చిరు వ్యాపారులకు రుణాలు అందక, స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ పలు రకాల జీవనోపాదులకు రుణాలు అందకపోవటంతో జీవనం ముందుకు సాగక ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీ మే నెల చివరిలో ఏర్పడగా అప్పటినుంచి ఇప్పటివరకు కూడా డేటా అనుసంధానం కాక ఇబ్బందులు పడుతున్నారు. దీని పరిధిలో ఉన్న 20 వార్డుల్లో పేద ప్రజలు రుణాల కోసం ఎదురుచూస్తూ కన్నులు కాయలు కాస్తున్నాయి. ఎలాంటి రుణాలు అందకపోవటం వలన మైక్రో ఫైనాన్స్ ప్రైవేట్ సంస్థల వైపు రుణాల కోసం ఎదురుచూస్తున్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డేటాను పట్టణ పేదరిక నిర్మాణ సంస్థలో అనుసంధానం చేసి రుణాలు, వేతనాలు అందించి ఆదుకోవాలని ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



**ప్రజాపక్షం/మధిర :** మధిర పట్టణంలో గుడ్ ఫ్రైడ్ సందర్భంగా శుక్రవారం క్రైస్తవులు పలు చర్చల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ఆర్సిఎం చర్చిలో ఉదయం నుంచే ప్రార్థనా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. యేసుక్రీస్తు శిలువ వేయబడిన రోజు గుర్తుగా విశ్వాసులు ఉపవాసం పాటిస్తూ పట్టణంలో ప్రధాన వీధుల్లో శిలువ మార్గంను ఆచరించారు. ఈసందర్భంగా ఆర్సిఎం చర్చి ఫాదర్ రమేష్ మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే క్రైస్తవుల జీవితంలో అత్యంత పవిత్రమైన రోజు అని తెలిపారు. యేసు క్రీస్తు మనుషుల పాపాల విమోచన కోసం తన ప్రాణాన్ని అర్పించిన త్యాగాన్ని ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని ఆయన సూచించారు. ప్రేమ, కరుణ, త్యాగం అనే విలువలను జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సహనభావం పెంపొందించుకోవాలని, ద్వేషాలకు తావులేకుండా జీవించాలనే సందేశాన్ని గుడ్ ఫ్రైడ్ ఇస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మండల పరిధిలోని తొండలగోపారంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో మండల, గ్రామశాఖ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎంపికైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. పేద వాడి సొంతింటి కలను నెరవేర్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు చేబ్రోలు సాంబయ్య దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర ఎఎంసి డైరెక్టర్ అద్దంకి రవికుమార్, సర్పంచ్ షేక్.కన్నసాహెబ్, గ్రామశాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ, నరెడ్ల వెంకటరెడ్డి, వాసిరెడ్డి రవికుమార్, వార్డు మెంబర్లు బొబ్బిళ్ల వీరవెంకయ్య, మేడేపల్లి భవాని, శివకృష్ణ, కాశిబోయిన అరుణ, చేబ్రోలు యాలాద్రి, వాసిరెడ్డి వెంకటరావు, సూర్యదేవర వెంకటేశ్వరరావు, నల్లమల బాబురావు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంటి పన్నుపై 5శాతం రాయితీ



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** 202627వార్షిక సంవత్సరానికి సంబంధించి ఏదులాపురంమున్సిపాలిటీలోని ఇంటి పన్ను(కరెంట్‌డిమాండ్) చెల్లింపులపై ప్రభుత్వం 5శాతం ఎర్లీ బర్డ్ డిస్కౌంట్ ప్రకటించినట్లు మున్సిపాలిటీ కమిషనర్ మున్వర్‌అలీ శుక్రవారం ఓ పత్రకటనలో తెలిపారు. ఈ రాయితీ 01042026 నుండి 30042026 వరకు ముందు ఇంటి పన్ను పెండింగ్ లేకుండా చెల్లించినవారికి ఈ ఒక్క నెల మాత్రమే వర్తిసుందన్నారు. అలాగే పాత బకాయిలపై ఎటువంటి రాయితీ లేదని స్పష్టం చేశారు. కావున మున్సిపాలిటీపరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఈ నెలాఖరుగా విధించిన గడువులోపు ఇంటి పన్ను చెల్లించి 5శాతం రాయితీ పొందాలని కోరారు.

# భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



**ప్రజాపక్షం/చింతకాని :** చింతకాని మండల వ్యాప్తంగా క్రైస్తవ సోదరులు శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. చింతకాని ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ శౌరి యేసు క్రీస్తు త్యాగాన్ని వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సిలువ మార్గంలో నడుస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా చర్చి ఫాష్టర్లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# కల్లూరులో ఘనంగా గుడ్ ఫ్రైడే



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండిలో ఘనంగా గుడ్ ఫ్రైడే పూజ కార్యక్రమాలు ప్రత్యేకంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని పెద్ద కోరుకొండిలో పునీత జోజప్ప దేవాలయం నుంచి వెన్నవల్లి గుట్ట వరకు పాదయాత్రతో 4 కిలోమీటర్ల మేర నడిచి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వెన్న వల్లి గుట్ట వద్ద మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉపవాస ప్రార్థనలతో పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు ప్రభువు మరణ సమయంలో 14 సార్లు పడిన పాట్లను స్మరించుకుంటూ, బైబిల్ వాక్యాలు, పాటలతో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో మత గురువులు వినయ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా బోధించారు. అదేవిధంగా కల్లూరు లోని కతోలిక చర్చి గురువులు సురేష్ జోషి లతోపాటు క్రైస్తవులు పురవీధులలో బైబిల్ వాక్యాలు, పాటలతో పాదయాత్ర చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో తాళ్లూరు వెంకటాపురం, చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, చెన్నూరు, ఎర్ర బోయినపల్లి తోపాటు కప్పల బంధం, కల్లూరు, పేరు వంచ, కిష్టయ్య బంజర , పుల్లయ్య బంజర, లోకవరం తదితర గ్రామాల క్రైస్తవులు, కన్య స్త్రీలు, ఉపదేశకులు, సంఘ పెద్దలు, సంఘస్తులు పాల్గొన్నారు. శుక్రవారంతో ఈ ఉపవాస దినాలు ముగిశాయి.

## ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి



ప్రజాపక్షం/కొత్తగూడెం : ఐడిఓసిలో శుక్రవారం దొడ్డి కొమరయ్య జయంతిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అంకిత్ పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జీవితం భావితరాలకు ఆదర్శం అన్నారు. ఆయన చేసి పోరాటం, చూపిన చొరవ నేటి యువత ఆచరించాలన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దుడల బుచ్చయ్య, సుంకు పెద్దాపురం , కంచెర్ల లింగయ్య, భైరి రవికుమార్, సాయి కుమార్, దుడల కిరణ్, జిల్లా అధికారులు, వసతిగృహ సంక్షేమాధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## స్మశాన వాటికకు మోక్షం కలగించరా..



ప్రజాపక్షం/అశ్వాపురం:దళితులపై, బీసీలపై వివక్ష ఇప్పటికీ కొనసాగుతోందా, ఇక్కడ కూడా దండోరా చిత్రం సీన్ రిపీట్ అవుతుందా అనే అనుమానాలకు తావిస్తూ, స్మశాన వాటికకు వెళ్లే దారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్లుగా ఈ సమస్య పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న గ్రామ దళితులు, బీసీలు అధికారుల నిర్లక్ష్యంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళితుల మౌలిక హక్కులకు సంబంధించిన ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, స్మశాన వాటికకు సరైన దారి ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే తహసీల్దార్, పంచాయితీ కార్యాలయం ముందు ధర్నాలకు దిగుతామని భారీ జన సందోహాన్ని కూడగట్టి ఆందోళనలు చేపడతామని అన్నారు.

## హెవీ వాటర్ ప్లాంట్ ఉద్యోగి ఆత్మహత్య



ప్రజాపక్షం/అశ్వాపురం: అశ్వాపురం మండలంలో విషాధకర ఘటన చోటు చేసుకుంది. భారజల కర్మాగారం(హెవీ వాటర్ ప్లాంట్)లో పని చేస్తున్న ఉద్యోగి మలుకూరి వెంకటరెడ్డి గౌతమినగర్ కాలనీలోని డీ టైప్ క్వార్టర్సులో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడికి భార్య , ఇద్దరు పిల్లలు ఉండగా, వారు ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్నట్లు సమాచారం, అనారోగ్య సమస్యల కారణం చేత మరణించి ఉండొచ్చని అతని తోడల్లుడు ప్రతాప్‌రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



ప్రజాపక్షం/ఆళ్లపల్లి:మండల పరిధిలోని మర్కోడు, జిన్నెలగూడెం, ఆళ్లపల్లి, గుండాల, అనంతోగు తదితర గ్రామాల్లో ఆర్సీఎం, సీఎస్ఐ, పెంతుకోస్తు, కృపా మందిరాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్సీఎం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ జేసు ప్రసాద్, సీఎస్ఐ పాస్టర్ గుజ్జర్లపూడి ఏసుపాదం, ఫెలోషిప్ అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే అనేది ఏసు క్రీస్తు చేసిన త్యాగాన్ని స్మరించుకునే పవిత్ర దినమని తెలిపారు. 40 రోజుల ఉపవాస దీక్షల అనంతరం ఈ రోజు జరుపుకుంటామని, మూడవ రోజు పునరుత్థానాన్ని ఈస్టర్ పండుగగా నిర్వహిస్తారని వివరించారు. ఈసందర్భంగా భక్తులు పురవీధుల గుండా బహిరంగ సిలువ మార్గం, సిలువారాధన నిర్వహించి, సిలువపై పలికిన ఏడు మాటలను చర్చిల్లో బోధించారు. ఈకార్యక్రమంలో డిఎస్ఎస్ ప్రశాంత, దామరిస్, మహిత, జ్యోతిర్మయి, యానిమేటర్ ప్రభాకర్, సంఘ పెద్దలు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్యకు ఘన నివాళి



ప్రజాపక్షం/కామేపల్లి: దొడ్డి కొమరయ్య 99వ జయంతి సందర్భంగా ఆయన త్యాగం తెలంగాణ సాధనకు పునాదిగా నిలిచిందని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. శుక్రవారం పండితాపురం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, జి రవి, చింతలపెద్ద వెంకయ్య, అల్లిక బక్కయ, శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాద్, మల్లికార్జున్, నరేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి మున్సిపాలిటీకి మకిలి




**అధికారులు, సిబ్బంది తీరుతో వార్తలకెక్కుతున్న వైనం**

**డిజిటల్ చెల్లింపులకు ఇస్తున్న రశీదులు నకిలీవేమోనని అనుమానాలు**

**ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది**

**గతంలో వాటర్ బాయ్‌లు నేడు పన్నులు వసూలు దారులు**

ప్రజాపక్షం/సత్తుపల్లి: కొందరు సిబ్బంది, అధికారుల తీరు సత్తుపల్లి మున్సిపాలిటీకి మకిలి పట్టిస్తుంది. గత కొన్ని నెలలుగా సత్తుపల్లి మున్సిపాలిటీ వివాదాల్లో నిలుస్తూ వార్తలకు ఎక్కుతుండడం ప్రజల్లో పలు అనుమానాలను రేకెత్తిస్తుంది. సత్తుపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న పరిణామాలతో ప్రజల్లో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పరిపాలనలో పారదర్శకత లేకపోవడం, సిబ్బంది వ్యవహారశైలి, ఆర్థిక లావాదేవీలపై పెరుగుతున్న అనుమానాలు అన్నీ కలిపి మున్సిపల్ వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా డిజిటల్ చెల్లింపుల విషయంలో ప్రజల్లో తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆన్‌లైన్ లేదా డిజిటల్ పద్ధతుల్లో చెల్లింపులు చేసిన తరువాత సిబ్బంది అందిస్తున్న రశీదులు సైతం అసలైనవేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాంకేతికతను పారదర్శకత కోసం వినియోగించాల్సిన చోట, అదే ప్రక్రియపై అనుమానాలు తలెత్తడం వ్యవస్థలో లోపాలను సూచిస్తోంది. మున్సిపల్ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పన్నుల వసూళ్లలో సరైన నిబంధనలు పాటించకుండా, వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారని పలువురు చెబుతున్నారు. గతంలో సాధారణ విధుల్లో ఉన్న వారే ఇప్పుడు పన్నుల వసూలుదారులుగా మారడం కూడా విమర్శలకు తావిస్తోంది. అర్హతలు, విధి విధానాలు పక్కనపెట్టి బాధ్యతలు అప్పగించబడుతున్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమాలపై ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు మౌనం పాటించడం మరింత అనుమానాలకు దారితీస్తోంది. ప్రజల అభిప్రాయం ప్రకారం, ఈ అక్రమాల్లో అధికారుల పాత్ర లేకపోతే వారు స్పందించకపోవడానికి కారణం ఏమిటి అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అధికార యంత్రాంగం స్పందించకపోవడం వల్ల సమస్యలు మరింత పెరుగుతున్నాయి. ఇక ప్రతిపక్షాలు కూడా ఈ అంశాన్ని తీవ్రంగా ఎత్తిచూపుతున్నాయి. మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలకు ఇదే కేంద్ర బిందువని విమర్శిస్తున్నారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## పర్సా కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపిన పేరుపల్లి పాలకవర్గం



ప్రజాపక్షం/కారేపల్లి:పేరుపల్లి పంచాయితీకి పర్సా కుటుంబానికి చెందిన 4 కుంటల స్థలాన్ని శుక్రవారం పంచాయితీ సర్పంచ్, పాలక వర్గం, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ఛైర్మన్ సమక్షంలో పంచాయితీ పాలకవర్గానికి అంగన్వాడీ భవన నిర్మాణ నిమిత్తం పర్సా సూర్యప్రకాష్ రావు, ఛాయాదేవి జ్ఞాపకార్ధంగా వారి కుమారులు, మనవళ్లు భూమిని అందించారు. ఈసందర్భంగా సర్పంచ్, పాలకవర్గ సభ్యులు పర్సా వెంకట సీతారామారావు, రాధాకిషన్‌రావు, హేమచందర్ రావు, సత్యసాయి(లేట్), రాఘువేందర్‌రావు, శేషగిరి రావు, భార్గవ్, ప్రకాష్ దత్తుకి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దంపతులు బానోత్ పద్మావతి, వీరభద్రు, ఉప సర్పంచ్ మల్లెల పావని, గురువమ్మ తల్లి ఆలయ ఛైర్మన్ కంచర్ల శ్రీనివాసరెడ్డి, పూజారి శ్రీను, 4వ వార్డు మెంబర్ కొప్పుల మమత, 7వ వార్డు మెంబర్ ధరావత్ లక్ష్మణ్, గ్రామపెద్దలు సత్తిరెడ్డి, బుడిగ సత్యనారాయణ, పులకాని శ్రీనివాస రెడ్డి, గుణపారపు లక్ష్మీ నారాయణ, బండారి నాగేష్, నరసింహారావు, బద్రి యాదవ్, తావూర్యా, మంగ్లు, వీరు, శ్రీను, పాల్గొన్నారు.

## జిల్లాలో జనగణన పనులు సమగ్రంగా చేపట్టాలి : కలెక్టర్



ప్రజాపక్షం/కొత్తగూడెం : జిలాల్లో జాతీయ జనగణన కార్యక్రమాన్ని సమగ్రంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకింత్ అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియలో భాగంగా ప్రతీ ఇంటికీ వెళుతూ ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన డేటా సేసరణ జరగాలని ఆయన సూచించారు. ఇందు కోసం 1వ తేది నుండి మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ శిక్షణలో కలెక్టర్ పాల్గొని ఫీల్డుస్థాయిలోపనిచేసే సిబ్బందికి అవసరమైన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్స్‌గా ఎన్ శివరామకృష్ణ, డా.పి సుస్మిత రజని పాల్గని 34 మంది ఫీల్డ్ ట్రైనీలకు జనగణన నిర్వహణ విధానంపై, హౌస్ సెన్సెస్, డేటా సేకరణలో పాటించాల్సన జాగ్రత్తలు, డిజిటల్ పద్ధతులు వినియోగం తదితర అంశాలపై శిక్షణ అందంచారు. శిక్షణలో భాగంగా మూడవ రోజు కలెక్టరేట్ సమీపంలోని పాలకొయ్యతండ ప్రాంతంలో ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. నిర్వాహకులను ఇంటింటికీ తీసుకెళ్లి సమాచారం సేకరించే విధానాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మొదటి ఇంటిలో హౌస్ సెన్సెస్ కార్యక్రమం కలెక్టర్ సమక్షంలో నిర్వహించారు. ఈ డెమో ద్వారా ఫీల్డ్ ట్రైనీలకు ప్రత్యక్ష అనుభవం అందింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జనగణనలో సేకరించే సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు ఎంతో కీలకమని అన్నారు. అందువల్ల ప్రతీ వివరాన్ని శ్రద్ధగా నమోదు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారికి అవసరమైన సమాచారాన్ని అందిస్తూ డేటా సేకరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ జిల్లా అధికార సిబ్బంది, సిఇఓ సంజీవరావు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కార్యదర్శి తప్పిదంతో అర్హత కోల్పోయిన ఇందిరమ్మ ఇల్లు

**- మంత్రి పేరు చెడగొడుతున్న నిర్లక్ష్య పరంపర**



ప్రజాపక్షం/కూసుమంచి: గ్రామీణ పేదల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పంచాయితీ కార్యదర్శి, వారి సిబ్బంది అధికారుల నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వస్తే కూసుమంచి మండలంలోని ఓ మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి వారి సిబ్బంది చేసిన తప్పిదం కారణంగా ఇప్పటికే మంజూరైన ఇందిరమ్మ ఇల్లు అర్హత కోల్పోయిన ఘటన మండలంలోని ఓ గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పథకం ద్వారా లబ్ది పొందాల్సిన కుటుంబం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సమస్యకు పరిష్కారం కనిపించకపోవడం బాధితుల్లో ఆగ్రహాన్ని పెంచుతోంది. విశ్వాసనీయ సమాచారం ప్రకారం ఓ సంబంధిత గ్రామానికి చెందిన ఒక పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. ప్రారంభ జాబితాలో పేరు నమోదై, గ్రామ స్థాయి ధృవీకరణ పూర్తయ్యాక లబ్దిదారునికి ఇల్లు మంజూరు అయినట్లు అధికారిక సమాచారం కూడా అందింది. అయితే పంచాయితీ కార్యదర్శి ఆన్‌లైన్ నమోదు, కుటుంబ వివరాలు భర్త పేరుకు బదులుగా బ్రదర్ అని ఇంకా అర్హతకు సంబంధించిన పత్రాలలో తప్పులు చేయడంతో లబ్దిదారుడి పేరు అర్హుల జాబితా నుండి తొలగించబడినట్లుగా పరిగణించాల్సి వస్తుంది. ఈ విషయం బయటపడిన తరువాత బాధిత కుటుంబం పలు మార్లు పంచాయితీ కార్యాలయం, మండల కార్యాలయం, సంబంధిత అధికారులను ఆశ్రయించింది. చివరకు తన వల్ల తప్పు జరిగిందని అంగీకరిస్తూ సంబంధిత పంచాయితీ కార్యదర్శి లిఖితపూర్వకంగా ఒక లేఖ ఇచ్చినట్లు సమాచారం. ఆ లేఖలో సాంకేతిక లేదా నమోదు తప్పిదం కారణంగానే లబ్దిదారుడు ఇప్పటివరకు ఒక్క సారి కూడా బిల్లు పొందలేకపోయారు అదే తరుణంలో మంజూరైన వారు ఇండ్లు పూర్తి చేసుకుని ఇళ్లల్లోకి పోయే స్థితి ఏర్పడింది వీరికి మాత్రం ఆ పరిస్థితి లేకుండా పోయింది. ఇప్పటికీ ఇల్లు నిర్మాణం కోసం దాదాపు నాలుగైదు లక్షలు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. అయినా వారికి బేస్మెంట్ బిల్లు సైతం మంజూరు కాలేదు. అయితే కార్యదర్శి తప్పు ఒప్పుకున్నప్పటికీ, ఇప్పటి వరకు బాధితుడికి న్యాయం జరగకపోవడం గమనార్హం. అధికారులు సమస్యను వెంటనే సరిదిద్దకుండా కాలయాపన చేస్తుండటంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. గ్రామ స్థాయిలో జరిగిన చిన్న తప్పిదాన్ని వెంటనే సవరించాల్సిన బాధ్యత ఉన్న ఉన్నతాధికారులు కూడా దీనిపై స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రజల్లో మరో చర్చ ఏమిటంటే ఇటువంటి ఘటనలు ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని స్థానిక మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కూసుమంచి మండలంలో ఇలా జరగటం చర్చనీయాంశంగా మారింది. పేదల కోసం ప్రభుత్వం మంచి ఉద్దేశంతో అమలు చేస్తున్న పథకాలలో కింది స్థాయి అధికారుల నిర్లక్ష్యమం కారణంగా మంత్రి పేరు చెడిపోతుందని గ్రామస్తులు అంటున్నారు. మంత్రి ప్రకటించిన పథకం ఒకటి, కింది స్థాయిలో జరుగుతున్న పని మరోటి అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కూడా పలు గ్రామాల్లో అర్హులైన కుటుంబాల పేర్లు జాబితాల్లో లేకపోవడం, అర్హత లేని వారికి ప్రాధాన్యం ఇవ్వడం, ఆధార్ లేదా రేషన్ కార్డు వివరాల్లో పొరపాట్లు, ఆన్‌లైన్ నమోదు లోపాలు వంటి సమస్యలు బయటపడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖపై మంత్రి మరింత పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, బాధిత కుటుంబ సభ్యులు కోరేది ఏమంటే...**

కార్యదర్శి ఇచ్చిన లేఖ ఆధారంగా వెంటనే అర్హత పునరుద్ధరించి, మంజూరైన ఇందిరమ్మ ఇల్లు తిరిగి ఇవ్వాలని, అలాగే ఈ తప్పిదానికి బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

# పర్యావరణ పరిరక్షణే మానవాళి మనుగడ

**రేపు ప్రపంచ పర్యావరణ దినోత్సవం**



ప్రజాపక్షం/భద్రాచలం : మానవాళి మనుగడకు పర్యావరణ పెను ప్రమాదంగా మారింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అకాల వర్షాలు, నీటి కొరత, గాలి కాలుష్యం, వంటి సమస్యలు రోజు రోజుకీ తీవ్ర రూపం దాలుస్తున్నాయి. ఇది కేవలం మానవ నిర్లక్షాల ఫలితమే.

**చెట్ల సంరక్షణ ఎంతో అవసరం :** మానవాళి మనుగడకు ప్రకృతిలో చెట్ల సంరక్షణ కీలకమైంది. చెట్ల ద్వారా అందే సహజ సిద్ధమైన ఆక్సిజన్ మనిషి జీవన ప్రమాణాన్ని పెంచుతుంది. కానీ ప్రస్తుతం ఆ చెట్ల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. అభివృద్ధి పేరిట చెట్లను ఇష్టాను సారంగా నరుకుతున్నారు. అడవులను నాశనం చేస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో భూమి కలుషితం అవుతోంది. దీంతో మానవ భవిష్యత్ ప్రమాదంలో పడుతోంది. ఒక వైపు నగరీకరణ వేగంగా జరిగిపోతుండగా మరో వైపు పచ్చదనం తగ్గిపోతోంది. ఇది మానవాళి మనుగడకు పెద్ద ప్రమాదం. చెట్లు నీడనిచ్చేని మాత్రమే కావు, ప్రధానంగా ప్రాణవాయివు అందించే జీవాధారాలు, ఒక చెట్టు నరికితే దీనికి బదులుగా పది మొక్కలు నాటే బాధ్యత తీసుకోవాలి.

**ప్లాస్టిక్ రహితమే లక్ష్యం :** ప్లాస్టిక్ రహిత సమాజాన్ని రూపొందించుకోవడం ద్వారా మానవ మనుగడ ముందుకు సాగుతుంది. ప్లాస్టిక్ కారకాల వల్ల భూమి కులుషితం అవుతోంది. ప్లాస్టిక్ వ్యర్థాలు మట్టిలో కలిసిపోకుండా రకరకాల వ్యాధులకు కారణమవుతోంది. నీటిని, జీవ వ్యవస్థను తీవ్ర ప్రభావం చేస్తున్నాయి. ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన ఎంతో అవసరం. ప్రతీ ఒక్కరు ఇందుకు కృషి చేసిన నాడే మానవాళి మనుగడ సుడిగుండాల నుండి బయటపడే అవకాశం ఉంది.

పర్యావరణ సమతుల్యత సాధ్యపడాలంటే ప్రధానంగా ప్రకృతిని కాపాడుకోవాలి. ఇందు కోసం ప్రతీ ఒక్కరు ఒక మొక్కని నాటడం ద్వారా ఇది సాధ్యమవుతుంది. ఇందు కోసం పెద్ద యజ్ఞమే చేయాల్సి వస్తోంది. ముందుగా మనుష్లు మనస్సులో మార్పు జరిగన నాడు ఇది సాధ్యమవుతుంది. చెట్లను విరిగిగా నాటడం ద్వారా ప్రాణవాయివు అంది మానవ మనుగడ కలుషితం లేకుండా సాగుతుంది. ప్లాస్టిక్ వాడకాలను తగ్గించడం అత్యంత ముఖ్యం. ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్ల వాడకం తగ్గించడం అత్యంత ముఖ్యం. వర్షపు నీటిని నిల్వ చేయడం కూడా పర్యావరణ పరిక్షణలో ఓ భాగమే. పరిసరాల పరిశుభ్రత కూడా మానవ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. పరిశుభ్రమైన వాతావరణంతో రోగాలు దరిచేరే అవకాశం ఉండదు. వాయి కాలుష్యం తగ్గించడం ఎంతో అవసరం, వాహనాలు వాడకాన్ని వీలైనంత తగ్గిచాలి. చిన్న చిన్న అవసరాలకు సైకిళ్ల వాడకం, కాలినడకపై ఆధారపడితే కొంత వరకు మేలు చేకూరనుంది.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం



ప్రజాపక్షం/పాల్వంచ : మండల పరిధి కేశవాపురం, జగన్నాధపురం గ్రామాల మద్యన నెలకొన్న ( శ్రీకనకదుర్గ ) పెద్దమ్మతల్లి దేవాలయంలో అమ్మవారికి శుక్రవారం పంచామృతాలతో అభిషేకం ఘనంగా నిర్వహించారు.ముందుగా మేళతాళాలతో భక్తులు, అర్చకులు జన్మస్థలం వద్దనున్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించారు. అనంతరం ఆలయంలోని పెద్దమ్మతల్లి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం, పంచహారతులు, నివేదన, నీరాజన, మంత్రపుష్పం తదితర పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీ కుమారి, ధర్మకర్తల మండల చైర్మన్ నాగేశ్వరరావు, సభ్యులు చవుగాని పాపారావు, రామిరెడ్డి, రమ్య, గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ఈ నెల 6న సీల్డ్ కవర్ టెండర్**

**ఈ నెల 6న, సీల్డ్ కవర్ టెండర్లు :** దేవాలయానికి చెందిన రెండు ఏసి ఫంక్షన్ హాల్స్ నూతన కాంప్లెక్స్‌లోని 1, 2 వ నెంబర్ షాపులు మరియు పూలు, పూల దండలు విక్రయించకొనేందుకు, ఫోటోలు తీసుకోవటానికి లీజు హక్కులు పొందటానికి ఆలయం తరుపున పోగుచేసిన చీరలను అమ్ముకొనేందుకు ఈ నెల 6వ, తేదీ సోమవారం సీల్డ్ కవర్ టెండర్ కం బహిరంగవేలం నిర్వహిస్తున్నామని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీ కుమారి తెలిపారు. మరిన్ని వివరాల కోసం దేవస్థాన కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు.

## కారేపల్లిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



ప్రజాపక్షం/కారేపల్లి: సింగరేణి మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న రోమన్ క్యాథలిక్ దేవాలయంలో శుక్రవారం ఫాదర్ రెవరెండ్ ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ ప్రకాష్ ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలకు సంబంధించి క్రైస్తవ సహోదరి, సహోదరులకు దైవ సందేశాన్ని వివరించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా కారేపల్లి విచారణ పరిధిలోని విశ్వాసులు అందరూ కారేపల్లి ఆర్సీఎం చర్చి నుండి మొదలుకొని నిర్మల స్కూల్, అంబేద్కర్ సెంటర్, సినిమాల సెంటర్ బస్టాండ్ సెంటర్ నుండీ దేవాలయం వరకు శిలువ మార్గం చేస్తూ పాదయాత్రగా వెళ్లారు. అనంతరం వారితో కలిసి రోమన్ క్యాథలిక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలకు సంబంధించి క్రైస్తవ సహోదరి, సహోదరులకు దైవ సందేశాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో నిర్మలా స్కూల్ సిస్టర్స్, జ్యోతి సిస్టర్, పినీల సిస్టర్, ఉపదేషులు ప్రసాద్, వీరభద్రం, బాల స్వామి, సునీత, సుజాత, అనిత, సంగస్థులు రత్తయ్య, బస్వకుమార్, నాగభూషణం, బయ్య నాగేశ్వర్‌రావు, సిలుముల, ప్రశాంత్ శ్రీను, కుమార్, జయమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



ప్రజాపక్షం/బూర్గంపాడు: మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయితీలోని రోమన్ క్యాథలిక్ చర్చ్‌లో ఫాదర్ పసల అంతోని ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే(పవిత్ర శుక్రవారం)వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే అనేది ఏసు ప్రభువు చేసిన త్యాగం, బలిదానాన్ని స్మరించుకునే పవిత్ర దినం. ఈ సందర్భంగా మోరంపల్లిబంజర్ విచారణకు చెందిన క్రైస్తవ విశ్వాసులందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని, ఏసు ప్రభువు శ్రమలను స్మరించుకుంటూ సిలువ మార్గాన్ని ఆచరించారు. ప్రభువు అనుభవించిన బాధలను గుర్తు చేసుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ పసల అంతోని, మెర్సీ సిస్టర్స్, దీక్ష సభ్యులు, విశ్వాసులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో గుడ్ ఫ్రైడే

ప్రజాపక్షం/భద్రాచలం : జిల్లా వ్యాప్తంగా ఏసుక్రీస్తు మరణదినం గుడ్ ఫ్రైడే వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా క్రైస్తవ మందిరాల్లో ఉపవాస ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. జిల్లాలో సిఎస్ఐ దేవాలయాలతో పాటు పెంతుకోస్తు, క్రీస్తు సంఘం తదితర డినామినేషనల్లు చెందిన చర్చీల్లో ప్రభువైన ఏసు క్రీస్తు సిలువ వేయబడిన దినాన్ని స్మరించుకుంటూ ఆరాధనలు, బైబిల్ పఠనాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయా చర్చీల్లో పాస్టర్లు మాట్లాడుతూ ఏసుక్రీస్తు త్యాగం జీవితాలకు ప్రేమ,క్షమ, శాంతి మార్గాన్ని చూపాలని తెలిపారు. ఈ సందర్భంగా క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను భక్తులకు బోధించారు. సర్వమానవాళి పాపాల కోసం ఏసు సిలువలో మరణించారని, ఆయన కార్తిన రక్తం ద్వారా పాపాలు పరిహారం అవుతాయని, అంతా చెడును విసర్జించి మంచికి చేరువవ్వాలని బోధించారు. ఏసు నేర్పిన ప్రేమ, దయా,జాలి, కరుణ కలిగి ఉండాలని, తోటివారి పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. అనంతరం సిలువ మార్గాన్ని తెలిపే ప్రత్యేక గీతాలాపనలు చేశారు.

## గుట్టను గుంతలుగా మార్చితే ఊరుకోం



ప్రజాపక్షం/కారేపల్లి: మండలంలోని గుట్టకిందగుంపు గ్రామ పంచాయితీ పరిధిలో గంగాదేవి గుట్టను గిద్దంగి పేరుతో అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తున్న కాంట్రాక్టర్‌పై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యావరణాన్ని నాశనం చేస్తూ లక్షల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపిస్తూ సంబంధిత అధికారులను నిలదీశారు. స్వయంభుగా వెలసిన కాళికాదేవి విగ్రహం వద్ద మట్టి తవ్వకాల వల్ల విగ్రహానికి మద్దతు లేకుండా పడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజనులు, ఆదివాసుల ఆరాధ్యదైవమైన కాళికమాత విగ్రహానికి హాని కలగడం వారి మనోభావాలను దెబ్బతీయడమేనని పేర్కొన్నారు. ఇప్పటికే అక్రమంగా తవ్విన మట్టి ద్వారా సంపాదించిన డబ్బును రికవరీ చేసి పంచాయితీ ఖాతాలో జమ చేయాలని, అనుమతులు లేకుండా గిద్దంగి నిర్మాణం ఎలా జరుగుతుందో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈవిషయంపై అధికారులు పునరాలోచించి తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సర్పంచ్ రాఘవులు, లక్ష్మీ నర్సు, కాంగ్రెస్ నాయకుడు తోగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ శంకుస్థాపన

ప్రజాపక్షం/కారేపల్లి:మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామ పంచాయితీ రామలింగాలపల్లి(కారేపల్లి క్రాస్ రోడ్డు)గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ ఇస్లావత్ రాజు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వార మంజూరు అవుతున్న సీసీ రోడ్లను పంచాయితీలో ఎక్కడ కూడా గ్రావెల్ రోడ్డు అనేది లేకుండా పూర్తిగా సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ బొమ్మల ధనమ్మ, వార్డు సభ్యులు సిద్ధంశెట్టి హారిక, బట్టు రోజా, బొగ్గారపు ముఖర్జీ, సుజాత, స్థానికులు సిద్ధంశెట్టి నాగయ్య, తోటకూరి రాంబాబు, గోవర్ధన్, సూరత్‌రెడ్డి, కమలాకర్ రెడ్డి, బట్టు మోహన్, బట్టు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**-అదనపు కలెక్టర్ శ్రీజ**



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : దొడ్డి కొమరయ్య జీవిత ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ తెలిపారు. శుక్రవారం లకారం ట్యాంక్ బండ్ వద్ద జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీజ పాల్గొని కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సాయుధ పోరాటంలో తొలి వీర మరణం పొందిన యోధుడిగా దొడ్డి కొమరయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. వారి ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, బిసి సంఘాల నాయకులు కూరాకుల నాగభూషణం, వివిధ సంఘాల నాయకులు గంగయ్య, చావళ్ల నాగేశ్వరరావు, కోడి లింగయ్య, చిత్తారు ఇందుమతి, గుడె మల్లయ్య, శోభానాయక్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, సాధిక్ అలీ, సుగుణరావు, నాగరాజు, గంగరాజు, బ్రహ్మయ్య, అధికారులు పాల్గొన్నారు.

# క్రీస్తు త్యాగాన్ని స్మరించుకునే రోజు గుడ్‌ఫ్రైడే

**మున్సిపల్ చైర్‌పర్సన్ కాపా చంద్రకళ**





ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీలో జరిగిన గుడ్‌ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న క్రీస్తు త్యాగాన్ని స్మరించుకునే రోజు గుడ్‌ఫ్రైడే. వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ శుక్రవారం 20వ వార్డు కౌన్సిలర్ వుండ్రు వరలక్ష్మి శ్యామ్‌బాబు సిలువ మోసారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ క్షమించడంలోనే నిజమైన విజయం ఉందని చాటి చెప్పిన క్రీస్తు త్యాగాన్ని స్మరించుకునే రోజు గుడ్‌ఫ్రైడే సర్వోన్నతుడైన దేవుని కుమారుడు తనను తాను తగ్గించుకొని రిక్తునిగా భువికి వచ్చి సమస్త మానవాళి పాపపరిహారార్థమై సిలువలో బలియోగమైన లోక రక్షకుడు ప్రభువైన క్రీస్తు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, 7వ వార్డు కౌన్సిలర్ ఫణీతి సైదులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, 1వ వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శీలం చంద్రశేఖర్‌రెడ్డి, వుండ్రు శ్యామ్‌బాబు, వీరంశెట్టి సీతారాములు, పమ్మి అశోక్, మత పెద్దలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్న ప్రభుత్వం

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల**




ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : పేద విద్యార్థులను విద్యకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దూరం చేస్తుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ఆరోపించారు. ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఫీజు బకాయిలను విద్యార్థుల నుండి వసూలు చేసుకుని ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని హైకోర్టు తీర్పునివ్వడం సరికాదని దానిని పునః సమీక్షించాలని కోరారు. ఫీజు రీయంబర్స్‌మెంట్స్‌కు సంబంధించి ప్రభుత్వం ఫీజు చెల్లిస్తుందని ప్రైవేటు కళాశాలలు విద్యార్థులను చేర్చుకున్నారని ఇప్పుడు ప్రభుత్వం బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వంపై మొట్టికాయలు వేయాల్సిన హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పునిచ్చి విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేసుకోవాలని ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు చెప్పడం దుర్మార్గమన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ పై ఆధారపడి చదువుతున్న విద్యార్థులు 15లక్షల మందికి పైగా ఉన్నారని ఈ తీర్పు వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఫీజు బకాయిలు రావడం లేదని పేద విద్యార్థులకు ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పవన్, గోపి, చైతన్య, రాఘవేంద్ర, నరేష్, సుకుమార్, ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవయవాల దానం



ప్రజాపక్షం/ ఖమ్మం : ఓ మహిళా జర్నలిస్టు విపత్కర పరిస్థితుల్లోనూ మరొకరికి సహాయపడాలన్న సదుద్దేశంతో తన భర్త అవయవాలను దానం చేసింది. వివరాల్లోకి వెళితే... పాపినేని అనంతలక్ష్మి డిజిటల్ మీడియాలో జర్నలిస్టుగా పనిచేస్తుండగా ఆమె భర్త పాపినేని నాగేశ్వరరావు విత్తన కంపెనీలో ఉద్యోగిగా పని చేస్తున్నారు. వీరిది తల్లాడ మండలం కలకొడిమ గ్రామం ఇటీవల నాగేశ్వరరావు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించి వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. వైద్యుల సూచన మేరకు అనంతలక్ష్మి తీవ్ర దుఃఖంలోనూ అవయవాలను దానం చేయాలని నిర్ణయించుకుంది. తన భర్త అవయవాల దానం ద్వారా మరికొందరికి జీవితం ప్రసాదించాలన్న అనంతలక్ష్మి ఆలోచనను పలువురు ప్రశంసించారు. నాగేశ్వరరావు అనంతలక్ష్మి దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలోని 12వ డివిజన్‌లో ఇందిరమ్మ చీరలను మేయర్ పునుకొల్లు నీరజ పంపిణీ చేశారు. శుక్రవారం డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారని ఇప్పుడు నగరంలోని మహిళలకు కూడా చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మి నాగేశ్వరరావు, సరిపూడి సతీస్, ఆలస్యం శేఖర్, బండి వెంకటేశ్వరరావు, మూలగుండ్ల వేణు, బాల మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్‌ఫ్రైడే

**సిలువ మోసిన కౌన్సిలర్ ఫణీతి సైదులు**



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డులో ఉన్న ఆర్‌సిఎం చర్చి ఆధ్వర్యంలో జరుగుతున్న గుడ్‌ఫ్రైడే వేడుకల్లో ఏడో వార్డు కౌన్సిలర్ ఫణీతి సైదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిలువ మార్గంలో సిలువను ఫణీతి సైదులు మోశారు. ఈ సందర్భంగా ఫణీతి సైదులు మాట్లాడుతూ యేసుక్రీస్తు చూపించిన ప్రేమ కరుణ జాలి నేటి ప్రపంచానికి ఆదర్శనీయమని అన్నారు. సంఘ లోకానికి శాంతి, క్షేమం, ప్రేమతత్వాన్ని బోధించిన జీసస్ త్యాగనిరతిని గుడ్‌ఫ్రైడే రోజున స్మరించుకుందాం. ప్రభువు కృపకు పాత్రులం అవుతాదాం అన్నారు. ఈ కార్యక్రమంలో సేవకులు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవితను కలిసిన పగిడిపల్లి వినోద్



ప్రజాపక్షం/ మధిర : ఏప్రిల్ 25వ తేదీన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు నూతన రాజకీయ పార్టీ ఆవిష్కరించడం, పార్టీ విధివిధానాలు పార్టీ జెండా రూపొందించుతున్న సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని జాగృతి ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా బాధ్యులతో పాటు మధిర నియోజకవర్గ నాయకులు పగిడిపల్లి వినోద్ పాల్గొని ఈ సందర్భంగా కవితక్కను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకులు కొల్లా రాఘురాం, నవశకం మధిర మండల అధ్యక్షులు కూరపాటి సురేష్, యూత్ మండల నాయకులు దుంపల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్‌ఫ్రైడే

ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : ఎర్రుపాలెం మండలంలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మానవాళి పాపాల నిమిత్తం ప్రభువైన దేవాది దేవుడు దీనుడై తనను తాను తగ్గించుకుని పరమను విడిచి భూవి పైకి దిగివచ్చి కల్వరి సిలువలో తన రక్తాన్ని చిందించి బలి యాగమైన తన ప్రాణాన్ని ఇచ్చిన యేసయ్య మరణించిన రోజు గుడ్‌ఫ్రైడే అదే శుభ శుక్రవారం అని సంఘం కాపరి సంఘస్తులకు బోధించారు. పాపులైన మానవాళికి రక్షణ కల్పించాలని రక్షణ తీసుకుని వచ్చాడని, పాపం అనే రోగములను తొలగించడానికి వైద్యుడిగా పశువుల పాకలో జన్మించాడని, మానవులు చేసిన ఘోరాతి ఘోరమైన పాపములను క్షమించి తను తాను వధను తేబడిన గొర్రె పిల్ల వలె అప్పగించబడ్డాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

# భార్యకు మేసేజ్ చేస్తున్నాడని భర్త దాడి

**- కత్తితో గొంతుపై దాడి, తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స**



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : భార్యకు మేసేజ్ చేస్తున్నాడనే అనుమానంతో యువకుడిపై భర్త కత్తితో దాడి చేసి సంఘటన ఖమ్మంరూరల్ మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...గోళ్లపాడు గ్రామానికి చెందిన శివ అతని ఇంటి పక్కన నివాసించే కుక్క మునేష్ ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లు. వీరిరువురు కలిసి తల్లంపాడులో ఓ సైట్‌లో ట్రాక్టర్‌లతో మట్టి తోలుతున్నారు. ఈనెల 2వ తేదీన మునేష్,అతని భార్యకు మధ్య గొడవ జరిగింది. అక్కడి నుంచి కోపంగా తల్లంపాడులోని సైట్ వద్దకు వెళ్లి నా భార్యకు ఎందుకు మేసేజ్ చేస్తున్నావ్ అంటూ గొడవ పడ్డాడు. అక్కడి నుంచి తన బైక్‌పై శివాను తీసుకొని ఆరెకోడుతండా వద్ద ఎవరు లేని ప్రదేశంలో బైక్ ఆపి కత్తితో దాడి చేశాడు. ఈ క్రమంలో అక్కడి నుంచి తప్పించుకొని, గునిగంటి లక్ష్మయ్య అనే వ్యక్తి ఫోన్ తీసుకొని తమ్ముడు త్రినేష్‌కు కాల్ చేసినాడు. అతను వెంటనే అక్కడికి చేరుకొని 108ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. హత్యాయత్నానికి పాల్పడటంతో గొం తు, కుడిచెవి, రెండు చేతులకు బలమైన గాయాలయ్యాయని తల్లి ధనలక్ష్మి పోలీసులకు ఫిర్యా దు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్ఓ ముష్క రాజు తెలిపారు.

# ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి




ప్రజాపక్షం/ బోనకల్ : బోనకల్ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, తక్షణమే బోనకల్ మండల కేంద్రంలో మొక్కజొన్న కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, పెన్షన్‌ను రూ.4వేలకు పెంచాలని, గ్రామాల్లో మౌలిక సమస్యల పరిష్కారం చేయాలని, వృద్ధాప్య, వితంతు పెన్షన్లు తక్షణమే ఇవ్వాలని, వేసవికాలంలో తాగునీరు అందించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పలు గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు అనేక చోట్ల కొట్టుమిట్టాడుతున్నాయని, ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకుల దృష్టికి ప్రజలు పలు సమస్యలు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గుంపుల జయరాజు, సోంపల్లి వంశీ, వడ్డెబోయిన వంశీ, దారిపల్లి కోటి, జులాది రవికుమార్, దారగాని సరోజిని, మల్లాది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవాళి పాప విమోచనం కోసం ప్రాణ త్యాగం చేసిన క్రీస్తు

**- శత్రువుని ప్రేమించడం ద్వారా శాంతి మార్గం ఏర్పడుతుంది**
**- ఆర్.సి.యం చర్చి ఫాదర్ తామస్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు**





**ప్రజాపక్షం/తిరుమలయపాలెం :** ప్రపంచ మానవాళి ప్రభువు మార్గాన్ని ఎంచుకొని ఆపదలో సాటి మానవుడికి సహాయం చేస్తూ తమ వంతు బాధ్యతను నెరవేర్చాలని ప్రభువు యేసుక్రీస్తు ప్రపంచ మానవాళికి ఆదర్శ ప్రియుడని పేద ప్రజల పట్ల అమితమైన ప్రేమ నిస్సహాయుల కరుణ శత్రువులను సైతం ప్రేమించడం ఆయన తెలిపిన మార్గమని తద్వారా శాంతి మార్గం ఏర్పడుతుందని తిరుమలాయపాలెం సి ఎస్ ఐ చర్చి ఫాదర్ తామస్ అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా తిరుమలాయపాలెం ఆర్.సి.యం చర్చి ప్రార్థన మందిరంలో భక్తిశ్రద్ధలతో క్రైస్తవులు బైబిల్ పఠనం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ తామస్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి పాప విమోచనం కోసం ప్రభువు ప్రాణ త్యాగం చేశారని ప్రభు యేసుక్రీస్తు సిలువ త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రార్థనలు నిర్వహించారు. ప్రపంచ మానవాళి పరిరక్షణకై ప్రభువు ఏసుక్రీస్తు పునర్జీవం పొందుతాడని ఆయన ఆశయ భావ వ్యక్తం చేశారు. ప్రతి మనిషి సాటి మనిషిపై త్యాగనీతితో ఉండాలని ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందించాలని శత్రువుని సైతం ప్రేమించే క్షమ గుణం అలమరుచుకోవాలని తద్వారా శాంతి నెలకొంటుందని ఆయన సందేశం అందించారు. గుడ్ ఫ్రైడే అనంతరం వచ్చే ఈస్టర్ పండుగ యేసుక్రీస్తు పునరుత్థానాన్ని సూచిస్తూ ఆశ, విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుంది అన్నారు. సిలువ విశిష్టతను తెలిపే విధంగా ఏసుప్రభు సిలువ మార్గాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరం

**- సర్పంచ్ జ్యోతికొండ**




**ప్రజాపక్షం/ బోనకల్ :** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, బోనకల్ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలంటే మండల అధికారులతో పాటు స్థానిక ప్రజల సహకారం అత్యంత అవసరమని గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ అన్నారు. బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలకు తెలియచేయాలనే ఉద్దేశ్యంతో గ్రామపంచాయతీ ఆవరణంలో ఫొటో చిత్రీకరణ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించటం జరిగింది. గ్రామంలో నిర్వహించిన రహదారి నిర్మాణాలు, డ్రైనేజి వ్యవస్థ, పరిశుభ్రత చర్యలు, పచ్చదనం కార్యక్రమాలు తదితర అభివృద్ధి పనులను ఈ ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు స్పష్టంగా చూపించారు. దీనివల్ల గ్రామ ప్రజలు తమ గ్రామంలో జరిగిన మార్పులను ప్రత్యక్షంగా చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికులు సర్పంచ్ జ్యోతి కొండ కృషిని, పంచాయతీ పాలకవర్గం, మల్టీపర్పస్ పనితీరును ప్రశంసిస్తూ గ్రామాభివృద్ధి కోసం ఇలాంటి పారదర్శక కార్యక్రమాలు మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామాభివృద్ధి దిశగా తీసుకున్న ఈ చర్య ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతతో ముందుకు వచ్చి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సహకారంతో బోనకల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని సర్పంచ్, కార్యదర్శి కోలా రాజేశ్వరి, పంచాయతీ పాలకవర్గం ఆశాభావం వ్యక్తం చేశారు.

# రహదారులన్నీ సీసీ రహదారులుగా మారుస్తాం: సర్పంచ్



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు గ్రామ పంచాయితీలోని అన్ని రహదారులను సీసీ రహదారులుగా మారుస్తామని సర్పంచ్ మందా నాగరాజు తెలిపారు. పంచాయితీ పరిధిలోని గౌతంపురం ఎస్సీ కాలనీలో రూ 8.5లక్షల విబిజి రామ్‌జీ నిధులతో నిర్మిస్తున్న సీసీ రహదారి పనులను పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌ఏ సహకారంతో పంచాయితీలో మట్టి రోడ్లు లేకుండా పూర్తి స్థాయిలో సీసీ రహదారులు నిర్మిస్తామని, పక్కా డ్రైనేజీలు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై రాజీ పడకుండా, పార్టీలకతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు శనగ కిషోర్, స్థానికులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి




**ప్రజాపక్షం/కారేపల్లి:** మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తక్షణమే ప్రారంభించి, ప్రభుత్వం ప్రకటించిన రూ 2400 మద్దతు ధరకు పంట కొనుగోలు చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు కమ్మకొండి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో ధర రూ 1600, 1700 మాత్రమే ఉండటంతో రైతులు నష్టాల్లో ఉన్నారని, అకాల వర్షాల భయంతో పంట నిల్వలో ఉందని తెలిపారు. ఎకరానికి 26 క్వింటాళ్ల పరిమితి కాకుండా పూర్తి దిగుబడిని కొనుగోలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొల్లేటి నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాశం అప్పారావు, కార్యవర్గ సభ్యులు మళ్లీ నాగేశ్వరరావు, నాయకులు లక్ష్మ ణ్, తేజ నాయక్, శంకర్, అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యులు రావుల నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# గిరిజనాభివృద్ధే ధ్యేయం : ఐటిడిఏ పిఓ రాహుల్

**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలను గిరిజనుల దరిచేర్చి వారిని అభివృద్ధి పర్యడమే ఐటిడిఏ ప్రధాన ధ్యేయమని, ఇక్కడి సిబ్బందికి అందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఐటిడిఏ పాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో గ్రూప్ 1 శిక్షణ డిప్యుటీ కలెక్టర్లు రెండు రోజుల పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసినందున వారితో పిఓ ప్రత్యేకంగా ముచ్చటించారు. జిల్లా కలెక్టర్ సముదాయంలో ఎన్ని కార్యాలయాలు ఉంటాయో ఐటిడిఏలో కూడా అన్ని కార్యాలయాలు ఉంటాయని, ఐటిడిఏ మినీ కలెక్టరేట్ వంటిదని చెప్పారు. ఈ కార్యాలయం గిరిజనాభివృద్ధి , గిరిజన విద్యాభివృద్ధి, గిరిజన గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు నిర్విరామంగా పనిచేస్తుందన్నారు. గిరిజన విద్యార్థుల సంక్షేమానికి వసతి గృహాలు, గురుకులాలు, తదితర విద్యాలయాల ద్వారా 35వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని చెప్పారు. కొండరెడ్ల విభాగం కోసం ప్రత్యేక కృషి జరుగుతుందని, క్రీడా పాఠశాలల, బిఇడి, డిఇడి కాలేజీ నడుస్తున్నాయని తెలిపారు. గిరిజన విద్యాలయాల్లో చదివిన పిల్లలు ఎంబిబిఎస్, ఇంజనీరింగ్ సీట్లు సాధించారని, పలువురి విద్యార్థులు జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొన్నారని తెలిపారు. ట్రైకార్ ద్వారా గిరిజనులకు రుణాలు అందించి వారి భవిష్యత్ తీర్చిదిద్దేందుకు కృషి జరుగుతుందన్నారు. పలు విధాలుగా గిరిజనాభివృద్ధికి ఐటిడిఏ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. మహిళా సంఘాలను పలోపేతం చేసి వారి ద్వారా ఆర్థికాభివృద్ధికి ప్రణాళికలు రచించామని, సోప్, షాంపులతో పాటు, మిల్లెట్ బిస్కెట్ తయారీ, విక్రయాలు, భద్రగిరి మార్ట్ వంటివి ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# కేటిఆర్, హరీష్‌రావుల దిష్టి బొమ్మలు దగ్ధం



**ప్రజాపక్షం/పాల్వంచ :** రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలోఅంబేద్కర్ సెంటర్‌లో ఆపార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుల దిష్టిబొమ్మలను శుక్రవారం దగ్ధం చేశారు.ఈ సంధర్భంగా డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత ప్రజాధరణ కలిగిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై కేటిఆర్, హరీష్‌రావులు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమన్నారు. ఇలాగే దుష్ప్రచారాలను కొనసాగిస్తే వారికి పుట్టగతుండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కాల్వ భాస్కర్‌రావు, బిఎస్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండం వెంకన్నగౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, నాయకులు భువన చందర్‌రెడ్డి, చింతా నాగరాజు, ఆవుల మధు, భట్టు మురళి, లక్ష్మణ్, రాము నాయక్, కాపా శ్రీను, గుండు రవి తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



**ప్రజాపక్షం/జూలూరుపాడు :** ఏసుక్రీస్తు శిలువపై మోపబడిన రోజును పురస్కరించుకుని గుడ్ ఫ్రైడే ను క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో శుక్రవారం జూలూరుపాడు మండలంలోని జూలూరుపాడు, వెంగన్నపాలెం , గుండె పూడి, పడమట నరసాపురం, పాపకొల్లు తదితర గ్రామాల్లోని చర్చిలలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జూలూరుపాడు లో ఆర్ సి ఎం చర్చి వారి ఆధ్వర్యంలో భక్తులు సిలువ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్సీఎం చర్చి ఫాదర్ లూర్థ్ కిరణ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో పయనించడం సమస్త మానవాళికి క్షేమకరమని, లోక కళ్యాణార్థం దైవ కుమారుడు చేసిన ఆత్మార్పణతో మనుషులకు కనువిప్పు కలగాలని అన్నారు. సిలువపై యేసు పలికిన ఏడు మాటలను ఈ సందర్భంగా భక్తులకు వివరించారు.

# వాటర్ ట్యాంకులను పరిశీలించిన సర్పంచ్



**ప్రజాపక్షం/అశ్వాపురం:**మండలంలోని మొండికుంట గ్రామ పంచాయితీలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను సర్పంచ్ మర్రి సంధ్య శుక్రవారం పరిశీలించారు. గ్రామ ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన ఆమె, ట్యాంకుల శుభ్రతను స్వయంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ట్యాంకులు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని, నీటి ద్వారా వ్యాపించే డయేరియా వంటి అంటు వ్యాధులను నివారించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అదే విధంగా, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పైపులైన్‌లలో లీకేజీలు ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించి, అవసరమైన మరమ్మతులు తక్షణమే చేయాలని ఆదేశించారు. గ్రామ ప్రజలకు సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు పంచాయితీ కట్టుబడి ఉందని సర్పంచ్ తెలిపారు.

# పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్‌కేటి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి

**ప్రజాపక్షం/అశ్వాపురం:** భారజల కర్మాగారం హెవీ వాటర్ ప్లాంట్ మణుగూరులో గత 39 సంవత్సరాలుగా నిబద్ధతతో సేవలందించిన నారాయణస్వామి గురువారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా అశ్వాపురం శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నారాయణస్వామి తన సేవా కాలంలో క్రమశిక్షణ, అంకితభావంతో సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని పిచ్చేశ్వరరావు కొనియాడారు. ఆయన చేసిన సేవలు సంస్థకు మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈసందర్భంగా నారాయణస్వామికి శాలువాతో సత్కరించి, భవిష్యత్ జీవితంలో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సహోద్యోగులు, స్నేహితులు పాల్గొన్నారు.